క్లుప్తంగా

వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా రాజమల్లు

రామన్నపేట : వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన వరికుప్పల రాజమల్లు నియమితులయ్యారు. హన్మకొండలో ఈ నెల 22న జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో సంఘ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లపు సమ్మయ్య నియామకపత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మహిళావిభాగం అధ్యక్షురాలు శివరాత్రి లక్ష్మమ్మ, రాష్ట్రకార్యదర్శి ఆలకుంట్ల కృష్ణ, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య, జిల్లా యువజన అధ్యక్షుడు గండి కోట హరికృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

పోచంపల్లి ఎస్‌ఐగా విక్రమ్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి నూతన ఎస్‌ఐగా ఎం. విక్రమ్‌రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్‌ఐ సైదిరెడ్డి ఎల్బీనగర్‌కు బదిలీపై వెళ్లారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మోత్కూరు : దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మోత్కూరు ఎస్‌ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరు బయట నిద్రిస్తే ఇంటికి తాళాలు వేసుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

చలివేంద్రం ప్రారంభం

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం సామాజిక కార్యకర్త నోముల యాదగిరి ప్రారంభించారు. కార్యక్రమంలో చల్ల సుధీర్, ఉపేందర్, వినయ్, సాయి, సాయి, శివ, ఉదయ్, కిరణ్, చరణ్, అరవింద్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

వలిగొండ : మండలంలోని కేర్చిపల్లిలో హైదరాబాద్‌లోని ఏబీ న్యూ లైఫ్ ఆస్పత్రి వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం సర్పంచ్ మద్దెల మంజుల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్ ఎండి, డాక్టర్ నిశాంత్,డాక్టర్ బాలకృష్ణ, అంజన్ కుమార్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

బీబీనగర్: మండలంలోని భట్టుగూడెం గ్రామంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు కొమిరె శ్రీకాంత్ ఆదివారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాధవిపురుషోత్తమ్‌రెడ్డి, ఆలయ చైర్మన్ పల్లా రామిరెడ్డి, ఎంపీటీసీ బాలచందర్, రామసాని నివాస్‌రెడ్డి, శ్రీరాం నర్సింహ, జంగయ్య పాల్గొన్నారు.

నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి

ఆత్మకూరు(ఎం): నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి దొడ్డి స్వామి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ మండల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎన్‌సీఈఆర్టీ సిలబస్ నుంచి జీవ పరిణామ క్రమం, పునరుత్పత్తి, మొఘలుల చరిత్ర, గాంధీ హత్య, గుజరాత్ అల్లర్లు తదితర పాఠ్యాంశాలను తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు దర్శనం వెంకన్న, జూకంటి కరుణాకర్, వెలిమినేటి సోమయ్య పాల్గొన్నారు.

రవ్వా శ్రీహరికి నివాళి

చౌటుప్పల్ : ద్రవిడ విశ్వవిద్యాలయ మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య రవ్వా శ్రీహరి మృతికి సంతాపం తెలుపుతూ పట్టణ కేంద్రంలోని పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బడుగు శ్రీరాములు, గోశిక బాలనర్సింహ, గోశిక నర్సింహ, పోలోజు రాజు, మసనం భరత్, రాజపేట అఖిల్ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కార్మికురాలు పద్మకు..

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ ఎస్సీ కాలనీకి చెందిన మున్సిపల్ కార్మికురాలు మేడి పద్మ మృతి చెందింది. మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి ఆదివారం పద్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు , తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి పండుగ



బోనాలు తీసుకెళ్తున్న గ్రామస్తులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో ఆదివారం బొడ్రాయి పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవతలకు మహిళలు బోనాలను తీసుకెళ్లి సమర్పించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్రె వెంకటయ్య, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



వలిగొండ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

వలిగొండ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు మండలంలోని ఎదుల్లగూడెం, ప్రొద్దటూర్, దాసిరెడ్డిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. అనంతరం మండలకేంద్రానికి చెందిన రేగూరి రమేష్ కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లా లలితా శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుసం రమేష్, పల్లెర్ల భాగ్యమ్మ, సురకంటి వెంకట్ రెడ్డి,వాకిటి అనంత రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, కునపురి కవిత,ర మొగుల్ల శ్రీనివాస్, మామిల్ల రత్నయ్య, ఐటిపాముల సత్యనారాయణ, రవి, ఎమ్మె లింగ స్వామి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం, ఎనగండితండా, అల్లాపురం, చిన్నకొండూరు, మంధోళ్లగూడెం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేస్తాం : డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



ఆలేరురూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డి

ఆలేరురూరల్ : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పటేల్‌గూడెంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మార్కెట్‌కు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలన్నారు. అంతకుముందు గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరక్టర్ మొగలగాని మల్లేషం, సర్పంచ్ పులగం పద్మయాదిరెడ్డి డైరక్టర్లు, మాజీ ఎంపీటీసీ పిక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు



ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం

ఆత్మకూరు(ఎం): దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. ఆదివారం మండలంలోని తుక్కాపురం, పుల్లాయిగూడెం, రాఘవాపురం, కూరెల్ల, పల్లెర్ల, లింగరాజుపల్లి, సర్వేపల్లి, రాయిపల్లి, తిమ్మాపురంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అందుబాటులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, వైస్ చైర్మన్ గందమల్ల జహంగీర్, సర్పంచ్‌లు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్, పెసరు గిరిజ, దొండ కమలమ్మ, ఎర్ర గీత, కొమిరెల్లి రాంరెడ్డి, పంజాల సుమతి, సుంకిశాల ఎల్లయ్య, ఎంపీటీసీలు సోలిపురం మల్లారెడ్డి, పల్లెర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మండలంలోని ఆత్మకూరు(ఎం), మొరిపిరాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రారంభించనున్నట్లు ఏపీఎం పక్కీరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

గుండాలను గుండెలో పెట్టుకుంటా

- ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

గుండాల : గుండాల మండలాన్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని, మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం గుండాల మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన మాటముచ్చట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అకాల వర్షాలకు గుండాలతో పాటు పలు మండలాల్లో ధాన్యం తడిసి రైతులు నష్టపోయారని తెలిపారు. కొనుగోళ్ల జాప్యం చేయడం వల్ల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఏ సమస్యనూ ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య, పీసీసీ సభ్యుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరిగౌడ్, పీసీసీ కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, ఎంపీటీసీ కోర్న నరేష్, మాజీ జెడ్పీటీసీలు కోలుకొండ యాదగిరి, విశాలాక్షి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజరత్నం, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు మచ్చ నాగిరెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్టేజీపైకి పిలువలేదని ఆగ్రహం

వేదికపై తనను పిలువలేదని సర్పంచ్ రాంరెడ్డిపై ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కుమ్మరికుంట్ల రాజరత్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో సీనియర్ నేతగా, సర్పంచ్‌గా అనేక సేవలందించానని ఆవేదన వ్యక్తం చేశారు. తనను స్టేజీపైకి పిలువకపోవడం తగదన్నారు. సర్పంచ్ రాంరెడ్డి క్షమాపణలు కోరడంతో పరిస్థితి సద్దుమణిగింది.

రాజ్యాంగం దేశానికే దిక్సూచి: ఎమ్మెల్యే



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : రాజ్యాంగం దేశానికే దిక్సూచి అని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అ న్నారు. మండల పరిధిలోని మంధోళ్లగూడెం గ్రామపంచాయతీ మధిర సింగరాయచెర్వు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రత్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగమే అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, సర్పంచ్ బూర్గు చంద్రకళకృష్ణారెడ్డి, ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, మాజీ సర్పంచ్‌లు యాట యోగానందం, బక్క శంకరయ్య, ఉపసర్పంచ్ ప్రకాష్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ బోరెం నర్సిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, సుర్కటి శ్రీధర్‌రెడ్డి, అయోధ్య, ముప్పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం



భువనగిరి : ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

భువనగిరి : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పట్ల బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఈటల రాజేందర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డికి ఈటల రాజేందర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దం వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు బర్రె జహంగీర్, నర్సింహ, మనోజ్, సుధాకర్,మహేందర్, శ్రీధర్ గౌడ్, రాజు, బాలరాజు, బబ్లూ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గునిగంటి వెంకటేశ్, ప్రధానకార్యదర్శి కుక్క కుమార్, అసెంబ్లీ ప్రధానకార్యదర్శి చేరాల సుధీర్‌కుమార్, రావుల అనిల్, జింకల జయసూర్య, సూరెపల్లి రాము, రుద్ర చందు, పెంట నవీన్, కుక్క అరుణ్, సిద్దేశ్వర్, వెంకటేశ్, మహేశ్, తరుణ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మోత్కూరు : కాంగ్రెస్ పార్టీపై బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఈటల రాజేందర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న గౌడ్, సురేష్, శ్రీను, ప్రవీణ్, శ్రీనివాస్ యాదవ్, అవిశెట్టి కిరణ్, నర్సింహ, వెంకన్న, ఉపేందర్, మధు, శేఖరాచారి, జాని పాల్గొన్నారు.

వలిగొండ : టీపీసీసీ అధ్యక్షుడు, ఎంపీ రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో టేకుల సోమారం మెయిన్ రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఈటల రాజేందర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నారగోని పాండు, చేగూరి స్వామి, చేగూరి బాలకృష్ణ, వనగంటి వెంకటేష్ యాదవ్, నారగోని మురళి, వెంకటేష్ , ఫయాజ్ బాబా, బండారు సాయి, బొడ్డుపల్లి శ్రీకాంత్ , మనోజ్ ,చేగూరి ప్రవీణ్, భాను ప్రసాద్, వినయ్, భరత్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఈటల రాజేందర్ దిష్టిబొమ్మను దహ నం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఏపూరి సతీష్, బాలకృష్ణ, రాసమళ్ల యాదయ్య, గోపాల్, కృష్ణ, నరేష్, నరేందర్, జున్ను, శ్రీశైలం పాల్గొన్నారు.

చౌటుప్పల్ : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్ డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ గౌడ్, ఎం.ఏ.ఖయ్యూం, నల్ల నర్సింహ, ఊదరి నర్సింహ, దొనకొండ కృష్ణ, మారగోని శేఖర్, లింగస్వామి, శ్రీశైలం, మహేష్, గోపాల్ తదితరులు ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం




రాజాపేట : పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు


రాజాపేట : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల 1977–78 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం హైదరాబాద్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి ఉపాధ్యాయులు సన్మానించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో రాపోలు రామచంద్రారెడ్డి, శేశారెడ్డి, కృష్ణమూర్తి గుప్త, విరువంటి గోపాలకృష్ణమూర్తి, అంజిరెడ్డి, పుల్లయ్య, భద్రారెడ్డి, భగవాన్ పలువురు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997–98 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకుని ఒకరినొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నక్క శేఖర్, రెవెల్లి యాదయ్య, కొంగరి ప్రకాశ్, తండ నర్సింహ, ఉమాశంకర్, నోముల మాధవరెడ్డి, గునిగంటి వెంకటేశ్, సంతోష్, గజ్జెల రామకృష్ణ, వడ్డేమోని వెంకటేశ్, శివరాజ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని భట్టుగూడెం గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల 1992–93 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు, ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తమరెడ్డి, సురేందర్‌రెడ్డి, సత్యనారాయణ, మణిపాల్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు దాసమోని వెంకటేష్, శంకర్, జగదీష్‌రెడ్డి, మహేందర్, శ్రీనివాస్, కృష్ణవేణి, కవిత, అనిత, బబిత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



భూదాన్‌పోచంపల్లి : జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు

ఘనంగా మహాత్మా బసవేశ్వరుడి జయంతి



వలిగొండ : బసవేశ్వరుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు



మోత్కూరు : బసవేశ్వరుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : మహాత్మా బసవేశ్వర 890వ జయంతి వేడుకలను కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ బసవేశ్వరుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్యాంసుందర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, వీరశైవ బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు లింగప్ప, రాజు, బాలరాజు పాల్గొన్నారు. ము న్సిపల్‌కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, ఎంపీడీఓ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : మహాత్మా బసవేశ్వరుడి ఆశయ సాధనకు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ అన్నారు. ఆదివారం బసవేశ్వరుడి జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి, లింగ బలిజ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, బయ్యని రాజు, అంజయ్య, పైళ్ల సోమిరెడ్డి, శశిధర్, నర్సింహ, కోటి, గుండా శివ సోమయ్య, గనగాని కృష్ణ, కోటల శేఖర్, పట్వారి వినోద్, వీరయ్య, శెట్టి సోమయ్య, జి.శివకుమార్, జి.భిక్షం, బి.విజయ్, వీరస్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో లింగబసవేశ్వర స్వామి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. లింగబసవేశ్వర స్వామి చిత్ర పటానికి ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, డిప్యూటీ తహసీల్దార్ జయలక్ష్మి, శ్రీశైలం, అనంతరెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలో మహాత్మా బసవేశ్వర జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మండల పరిషత్ పర్యవేక్షకులు జ్ఞాన ప్రకాష్ రెడ్డి పాల్గొని బసవేశ్వర చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ పృథ్వీరాజ్, నూకల రవీందర్ రెడ్డి, కుషంగల భాను, అనిల్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సంఘ సంస్కర్త మహాత్మా బసవేశ్వరుడి జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్య సుశీలరవీందర్‌నాయక్‌తో పాటు పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీటీసీ మోహన్‌బాబునాయక్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహరెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు నర్సింహులు, కో ఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, సంతోష్‌కుమార్, నాగరాజు, మాజీ సర్పంచ్ హరినాయక్, రఘు, శ్రీకాంత్, రాజేశ్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో, బీసీ విద్యార్థి వసతి గృహంలో ఆదివారం బసవేశ్వరుడి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, సర్పంచ్ బొల్ల శ్రీనివాస్, పల్లెర్ల రాజు, కాసుల వెంకన్న, వెంకన్న, శ్రీనివాస చారి,పబ్బు వెంకట రమణ,దయాకర్, సునీల్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో మహాత్మా బసవేశ్వరసామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మఠం శశిధర్, వీరశైవ లింగాయత్, లింగబలిజ సంఘం మండల అధ్యక్షుడు వీరప్ప, రమేష్, నాగప్ప, శివకుమార్, మల్లికార్జున్, బాలక్రిష్ణ, కొండయ్య, గణేష్, గుండారపు శ్రీశైలం, అన్నపూర్ణ, శోభ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. ఆగమాగం

జిల్లాలోని చౌటుప్పల్, అడ్డగూడూరు, మోత్కూరు, గుండాల, మోటకొండూరు, భూదాన్‌పోచంపల్లి మండలాల్లో ఆదివారం కురిసిన అకాల వర్షం అన్నదాతకు తీరని నష్టాన్ని కలగజేసింది. సింగిల్‌విండో, ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. పలు చోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు కూలిపోయాయి. వరి చేలు నేలవాలాయి.

–సాక్షి నెట్‌వర్క్



చౌటుప్పల్ : వర్షపు నీటిలో కొట్టుకుపోతున్న ధాన్యాన్ని లాగుతున్న రైతులు



మోటకొండూర్ : తడిసిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతు



చౌటుప్పల్ : ధాన్యం కుప్పలపై కప్పిన కవర్లపై నిలిచిన నీటిని తొలగిస్తున్న రైతులు



మోటకొండూర్ : అమ్మనబోలు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ..



చౌటుప్పల్ : వ్యవసాయ మార్కెట్‌లో నిలిచిన వర్షపు నీరు



అడ్డగూడూరు : ధర్మారం కొనుగోలు కేంద్రంలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎత్తుతున్న రైతులు

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

చౌటుప్పల్ : అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జక్కలి ఐలయ్య అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఎండి.హన్నుభాయ్, నెట్టు శ్రీకాంత్, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, నల్ల పర్వతాలు, సిలివేరు నర్సింహ, ఎండి.వహీద్, ఉన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

బొమ్మలరామారం : ఈ నెల 30న మండలంలోని మర్యాల గ్రామంలో నిర్వహించనున్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణ మహోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఆమె నివాసంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ దామోదర్ గౌడ్, రాంబ్రహ్మం చారి, శ్రీనివాస్ చారి, విఠల్ చారి, బాల బ్రహ్మచారి, లక్ష్మీనర్సింహ చారి, నరేష్ చారి పాల్గొన్నారు.

గంధమల్ల ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలి

ఆలేరురూరల్ : గంధమల్ల ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే, జెడ్పీటీసీ కుడుదుల నగేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం నుంచి ఉలుకు పలుకు లేకపోవడంతో ప్రజలు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికలప్పుడే గంధమల్ల ప్రాజెక్టు గుర్తుకు వస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, పల్లె సంతోష్, దూడల ఉదయ్, బద్రు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

భువనగిరి : పట్టణంలోని 22,23వ వార్డులకు చెందిన పలువురు యువకులు ఆదివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.